

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS
మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 01-10-2025 | సంపుటి - 25 | సంచిక -138 | రూ : 4 | పేజీలు: 8



## సాయంత్రం బీటెక్‌కు ఉమ్మడి పరీక్ష!

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రతిపాదన
- అనుమతి రాగానే పరీక్ష, ప్రవేశాల నిర్వహణ

హైదరాబాద్: పాలిటెక్నిక్ డిప్లొమా చదివి, ఉద్యోగం చేస్తున్న వర్కింగ్ ప్రొఫెషనల్స్ సాయంత్రం వేళ బీటెక్ చదువుకునే అవకాశం కల్పించేందుకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రవేశాలు చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి భావిస్తోంది. ఎప్‌సెట్, ఐసెట్, ఎడ్‌సెట్ తదితర వాటి మాదిరిగా కన్వీనర్‌ను నియమించేందుకు పరీక్షలు, ప్రవేశాలు జరిపేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల ప్రతిపాదన పంపినట్లు సమాచారం. విద్యాశాఖ జీఓ జారీ చేస్తే ఆ వెంటనే చర్యలు చేపట్టేందుకు విద్యామండలి సిద్ధమైంది. గత విద్యా సంవత్సరం(202425) ఓయూ ఇంజినీరింగ్ కళాశాలతోపాటు ఆ వర్సిటీ పరిధిలోని నాలుగు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు, జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలతోపాటు ఆ వర్సిటీ అనుబంధ గుర్తింపు ఉన్న మరో ఆరు కళాశాలల్లో సాయంత్రం బీటెక్‌లో ప్రవేశాలు కల్పించారు.

ప్రఖ్యాత కంపెనీ ఎయిర్ బస్ కోసం

## ఏపీ ముందడుగు



2లో

- ఎయిర్‌బస్ బోర్డుతో ఢిల్లీలో మంత్రి నారా లోకేశ్ ఉన్నత స్థాయి సమావేశం
- ఏపీలో విమానాల తయారీ యూనిట్ ఏర్పాటుకు కీలక ప్రతిపాదన
- ప్రధాన యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమల క్లస్టర్ ఏర్పాటుపై చర్చ
- రాష్ట్ర ఏరోస్పేస్ పాలసీ, వేగవంతమైన అనుమతులపై లోకేశ్ వివరణ
- ఏపీని ఏరోస్పేస్ ఎగుమతుల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

వెనుకబడిన ప్రాంతాలకు

## ఆ నిధులే కీలకం

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు



2లో

## హైదరాబాద్ లోని 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్ పేరు మారింది!

- 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్ గా పేరు మార్పు
- పేరు మారుస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- కొత్త పేరుతో బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

హైదరాబాద్, 30 సెప్టెంబర్ :హైదరాబాద్ లోని కీలకమైన ఫ్లైఓవర్లలో ఒకటైన 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్ పేరు మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ పేరును 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త పేరుతో కూడిన బోర్డును సైతం ఫ్లైఓవర్ వద్ద తరువాయి 2లో






2లో

కోస్తాంధ్రకు వర్ష సూచన...

## ఎల్లో అలర్ట్ జారీ

- 24 గంటల్లో అల్పపీడనంగా మారనున్న ఉపరితల ఆవర్తనం
- ఉత్తర కోస్తాలో భారీ వర్షా లకు అవకాశం
- ప్రకాశం బ్యారేజ్‌కు రెండో ప్రమాద హెచ్చరిక

కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు

## 42 శాతం రిజర్వేషన్ ప్రకటించారు

- ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ప్రశ్న
- బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని వెల్లడి
- కోర్టుకు వెళ్లవద్దని మంత్రులు చెబుతున్నారు.. వెళితే అభ్యంతరమేమిటని ప్రశ్న



2లో

54 ప్రైవేటు వర్సిటీలకు

## యూజీసీ నోటీసులు




- నిబంధనలు ఉల్లంఘించిన 54 ప్రైవేట్ వర్సిటీలకు యూజీసీ నోటీసులు
- వెబ్‌సైట్లలో తప్పనిసరి సమాచారాన్ని పెట్టకపోవడంపై ఆగ్రహం
- పలుమార్లు హెచ్చరించినా స్పందించని యూనివర్సిటీలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాల కోసమే ఈ చర్యలన్న యూజీసీ
- వెంటనే వివరాలు అప్‌లోడ్ చేయాలని స్పష్టమైన ఆదేశం
- జాబితాలో పలు రాష్ట్రాల్లోని ప్రముఖ ప్రైవేట్ యూనివర్సిటీలు

2లో



2లో

## సైబర్ నేరాలపై అవగాహన లేక చాలామంది నష్టపోతున్నారు

- నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్
- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
- ప్రముఖులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయవద్దని సూచన

ముఖ్యమంత్రిని కలిసిన

## క్రికెటర్ తిలక్ వర్మ..

రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ

- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ



2లో

# ప్రఖ్యాత కంపెనీ ఎయిర్ బస్ కోసం ఏపీ ముందడుగు... ఢిల్లీలో నారా లోకేశ్ కీలక సమావేశం

ఢిల్లీ, 30 సెప్టెంబర్ : రాష్ట్రాన్ని ఏరోస్పేస్ రంగంలో కీలక కేంద్రంగా మార్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌ను రాష్ట్రానికి ఆహ్వానించేందుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో ఆ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. 'మేకిన్ ఇండియా' అవకాశాలను పరిశీలించేందుకు తొలిసారిగా భారత్‌కు వచ్చిన ఎయిర్‌బస్ బోర్డు ముందు మంత్రి లోకేశ్ ఒక ఆకర్షణీయమైన ప్రతిపాదన ఉంచారు. ఈ భేటీలో ఎయిర్‌బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్‌తో పాటు సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీలో కేవలం ప్రధాన యూనిట్‌ను మాత్రమే కాకుండా, దానికి అనుబంధంగా టైర్ 1, టైర్ 2 సరఫరాదారులు, ఇతర భాగస్వాములతో కూడిన ఒక ఇంటిగ్రేటెడ్ ఏరోస్పేస్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీనివల్ల తయారీ ప్రక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, తక్కువ ఖర్చుతో ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న భూమి, పరిశ్రమలకు అనుకూలమైన ఏరోస్పేస్ పాలసీ, టెక్నాలజీ బదిలీకి ఉన్న సానుకూలతలను ఆయన




వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెట్టుబడులను ఆకర్షించడంలో ఉన్న ట్రాక్ రికార్డును, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సింగిల్ విండో విధానంలో వేగంగా అనుమతులు ఇస్తామని, ప్రాజెక్టును నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్లలో ఎయిర్‌బస్ అవసరాలకు తగినట్టుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన బోర్డుకు హామీ ఇచ్చారు.

# 54 ప్రైవేటు వర్సిటీలకు యూజీసీ నోటీసులు

ఢిల్లీ, 30 సెప్టెంబర్ : దేశవ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రైవేట్ యూనివర్సిటీలపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవసరమైన కీలక సమాచారాన్ని తమ వెబ్‌సైట్లలో బహిర్గతం చేయడంలో విఫలమైన 54 ప్రైవేట్ యూనివర్సిటీలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. ఈ చర్య ఉన్నత విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా యూజీసీ తీసుకున్న కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం, ప్రతి యూనివర్సిటీ తమ వద్ద అందుబాటులో ఉన్న కోర్సులు, ఫ్యాకల్టీ వివరాలు, విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, ఆర్థిక వ్యవహారాల వంటి పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఎటువంటి లాగిన్ లేదా రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా ఈ వివరాలను ఎవరైనా సులభంగా చూసే వీలు కల్పించాలి. అయితే, ఈ నిబంధనలను 54 వర్సిటీలు ఏమాత్రం పట్టించుకోలేదని యూజీసీ తన నోటీసులో స్పష్టం చేసింది. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు లేఖలు, ఈమెయిళ్ల ద్వారా హెచ్చరించడమే కాకుండా, ఆన్‌లైన్ సమావేశాల్లోనూ చర్చించినప్పటికీ ఆయా యూనివర్సిటీల నుంచి సరైన స్పందన రాలేదని యూజీసీ పేర్కొంది. ఈ నేపథ్యంలో, యూజీసీ కార్యదర్శి ప్రొఫెసర్ మనీశ్ జోషి ఈ 54 వర్సిటీలకు లేఖలు రాశారు. "విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కీలక నిర్ణయాలు తీసుకునే ముందు ఉన్నత విద్యా సంస్థల గురించి పూర్తి, ప్రామాణిక సమాచారాన్ని పొందే వీలుండాలి" అని ఆయన తన లేఖలో నొక్కిచెప్పారు. ఈ జాబితాలో గుజరాత్, హరియాణా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మహా రాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లోని ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయి. కేవలం వెబ్‌సైట్‌లో వివరాలు అప్‌లోడ్ చేస్తే సరిపోదని, అదే సమాచారాన్ని పర్యవేక్షణ కోసం తమ కమిషన్‌కు కూడా సమర్పించాలని యూజీసీ తేల్చిచెప్పింది. ఈ చర్యల ద్వారా ఉన్నత విద్యాసంస్థల్లో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ప్రజల్లో నమ్మకాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని యూజీసీ పునరుద్ఘాటించింది.

# విజయ్ పార్టీ నేత 'విప్లవం' పోస్ట్.. తమిళ రాజకీయాల్లో పెనుదుమారం!

తమిళనాడు, 30 సెప్టెంబర్ : తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ సీనియర్ నేత చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ తీవ్ర రాజకీయ దుమారం రేపింది. అధికార డీఎంకే 'దుష్ట ప్రభుత్వం'పై నేపాల్ యువతలా తిరుగుబాటు చేయాలంటూ టీవీకే ప్రధాన కార్యదర్శి అధవ్ అర్జున 'ఎక్స్'లో పిలుపునివ్వడం వివాదానికి దారితీసింది. కరూర్ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన 48 గంటల్లోపే ఈ పోస్ట్ రావడం గమనార్హం. వివాదం ముదరడంతో ఆ పోస్ట్‌ను వెంటనే తొలగించారు. "యువత నేతృత్వంలోని విప్లవమే దీనికి ఏకైక పరిష్కారం. శ్రీలంక, నేపాల్‌లలో 'జెన్ జీ' యువత అక్కడి ప్రభుత్వాలపై తిరగబడింది. ఇక్కడ కూడా యువతే విప్లవానికి నాయకత్వం వహిస్తుంది. ఆ విప్లవమే ప్రభుత్వ మార్పునకు కారణమవుతుంది. దుష్ట పాలకుడి కింద చట్టాలు కూడా దుష్టంగానే మారతాయి" అని అధవ్ అర్జున తన పోస్టులో పేర్కొన్నారు. రోడ్డుపై నడిచినందుకే పోలీసులు ప్రజలపై దాడులు చేస్తున్నారని, సోషల్ మీడియాలో అభిప్రాయాలు చెప్పినందుకు అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధవ్ అర్జున పోస్ట్‌పై డీఎంకే తీవ్రంగా స్పందించింది. లోక్‌సభ ఎంపీ కనిమొళి ఈ పోస్ట్‌ను 'బాధ్యతారహితమైనది' అని అభివర్ణించారు. ఇది రాష్ట్రంలో హింసను ప్రేరేపించేలా ఉందని ఆమె హెచ్చరించారు. వివాదం తీవ్రం కావడంతో టీవీకే వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఆ పోస్ట్‌తో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, అది అర్జున వ్యక్తిగత అభిప్రాయమని స్పష్టం చేసింది. "పార్టీ గానీ, విజయ్ గానీ ఎన్నడూ ప్రజలను, హింసను రెచ్చగొట్టరు" అని టీవీకే వర్గాలు తెలిపాయి.

# ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ.. రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ

హైదరాబాద్, 30 సెప్టెంబర్ : ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

*** రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించారు

హైదరాబాద్, 30 సెప్టెంబర్ : కోర్టులో చెల్లవని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరపున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.

# వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం

అమరావతి, 30 సెప్టెంబర్ : ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!

పాకిస్థాన్, 30 సెప్టెంబర్: పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి.



ఈ పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహిస్తూ ప్రకటన చేయలేదు. అయితే, బలూచ్ తిరుగుబాటు గ్రూపులు తరుచూ భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుంటాయి. ఈ దాడిని బలూచిస్థాన్ ముఖ్యమంత్రి మీర్ సర్ఫరాజ్ ఖండించారు. ఇది ఉగ్రదాడి అని ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులు పిరికి చర్యల ద్వారా దేశం యొక్క సంకల్పాన్ని బలహీనపరచలేరని ఆయన అన్నారు. ప్రజలు, భద్రతా దళాల త్యాగాలు వృధా కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన లేక చాలామంది నష్టపోతున్నారు

హైదరాబాద్, 30 సెప్టెంబర్ : సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కొరవడటంతో చాలామంది నష్టపోతున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నగర నూతన సీపీగా ఆయన ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడ మనం డ్రగ్స్ సమస్యను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళతామని ఆయన అన్నారు. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోందని, అలాంటి వాటిని ప్రోత్సహించవద్దని ప్రముఖులను కోరారు. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను విశ్వసించవద్దని ఆయన అన్నారు. అలాగే అరుదైన వ్యాధులకు ఔషధాలు అని చెప్పే వారిని కూడా నమ్మవద్దని హితవు పలికారు. ఆన్‌లైన్ మోసాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనార్ వెల్లడించారు. ఇందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల సమయం వృథా కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# హైదరాబాద్ లోని 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్ పేరు మారింది!

హైదరాబాద్, 30 సెప్టెంబర్ : హైదరాబాద్‌లోని కీలకమైన ఫ్లైఓవర్లలో ఒకటైన 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్ పేరు మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ పేరును 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త పేరుతో కూడిన బోర్డును సైతం ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయడంతో ఈ మార్పు అధికారికంగా అమల్లోకి వచ్చింది. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయం సమీపంలో ఈ ఫ్లైఓవర్ ఉంది. ఇప్పటివరకు 'తెలుగు తల్లి' ఫ్లైఓవర్‌గా అందరికీ సుపరిచితమైన ఈ ఫ్లైఓవర్... ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇకపై 'తెలంగాణ తల్లి' ఫ్లైఓవర్‌గా గుర్తింపు పొందనుంది. నగరంలోని ప్రధాన కూడళ్లను కలిపే ఈ మార్గంలో అధికారులు కొత్త పేరును సూచిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు.



# కోస్తాంధ్రకు వర్ష సూచన... ఎల్లో అలర్ట్ జారీ

ఆంధ్రప్రదేశ్, 30 సెప్టెంబర్ : ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాన్ని ఒకేసారి వర్షాలు, వరదలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఓవైపు ఉత్తర కోస్తా సమీపంలో ఉపరితల ఆవర్తనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరోవైపు కృష్ణా, గోదావరి నదులకు వరద ఉద్ధృతి కొనసాగుతోంది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం, ఉత్తర కోస్తా పరిసరాల్లో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం రాబోయే 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుంది.



# స్థానిక ఎన్నికల్లో విజయం మనదే

* **ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన చంద్రుగుండలో స్థానిక ఎన్నికల సన్నాహాక సమావేశం**

ప్రజాస్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ కళ్యాణమండపంలో దారం గోవింద రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల సన్నాహాక సమావేశానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిలధులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీల అమలతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడ అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి యావత్ తెలంగాణను మోసం చేసిన బిఆర్ఎస్, కేంద్రం నుండి నిధులు కేటాయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్న బీజేపీ లను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో సహారా మేనేజర్ మాజీ రామాంజనేయులు మృతి



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందు పట్టణంలోని జగదంబ సెంటర్ ధనలక్ష్మి స్వీట్ షాప్ పక్కన ఇంటి పైన సోలార్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు సహారా మేనేజర్ మాజీ రామాంజనేయులు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు.పూర్తి వివరాలు తెలియలిసి ఉంది.

## గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

* **పరారీలో మరో ముగ్గురు, 204 కిలోల గంజాయి స్వాధీనం**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడిని బూర్గంపాడు పోలీసులు పట్టుకోగా, మరో ముగ్గురు నిందితులు పరారయ్యారు. వారి వద్ద నుంచి 204 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం బూర్గంపాడు మీదుగా చింతూరు నుండి హర్యానాకు హెచ్ఆర్ 33 బి 6330 నెంబరు గల కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నారు. కారులో మొత్తం నలుగురు నిందితులు ఉండగా, వారిలో హర్యానాకు చెందిన సంజయ్ కుమార్ పట్టుబడగా, ప్రిన్స్ కుమార్, ప్రధాన్ కారా, లఖన్ హంతాల్ పరారైనట్లు ఎస్సై తెలిపారు. కారులో 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ నకు తరలించినట్లు తెలిపారు. గంజాయి విలువ రూ.1,02,46,500/- ఉంటుందని ఎస్సై చెప్పారు.

## అక్టోబర్ 02 న ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో దసరా జమ్మి వేడుకలు

* **ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య..**



ప్రజాస్ఫూర్తి , ఇల్లందు: అక్టోబర్ 02 న ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో దసరా జమ్మి వేడుకలు జరగనున్నట్లు బానోత్ రాంబాబు తెలిపారు. ఈ జమ్మి వేడుకకు సిని ప్రముఖులు హైపర్ ఆది,వినోద్,సన్ని,కెవు కార్తీక్,సింగర్ సిగ్మా. హజరుకానున్నట్లు తెలిపారు. మైసూర్ ను తలపించే విధంగా మన ఇల్లందులో ఈ ఎడాది కోరం కనకయ్య అధ్వర్యంలో జమ్మి వేడుకలు నిర్వహించబోతున్నాం ఈ ఎడాది నూతనంగా జమ్మి వేడుకలలో జమ్మి చెట్టు,పాలపిట్ట ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కుటుంబ సమేతంగా వేలాది సంఖ్యలో పాల్గోని జమ్మి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. జమ్మి వేడుకలలో భాగంగా టౌన్ కాంగ్రెస్ కమిటి అధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుందు ఎర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గోని దసరా ఉత్సవాలలో భాగంగా అనాధి కాలం నుండి ప్రతి ఎడాది ఇల్లందు లో నిర్వహించే జమ్మి వేడుకలు ఈ సంవత్సరం సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ వేడుకకు *మన ప్రియతమ నాయకులు,ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిధి గా హజరుకానున్నారు. అని,వచ్చే ప్రేక్షకులను ఆనంద పరిచెందుకు జబర్థస్త్ ట్రూప్ తో పాటు,భక్తి శ్రేధ్ధలతో ఈఏడాది నూతనంగా జమ్మి చెట్టు,పాలపిట్ట ఏర్పాటు చేయడం జరుగుంది.అని కావున వేలాది తరలి వచ్చి జమ్మి వేడుకలలో పాల్గోని విజయవంతం చేయవల్సిందిగా కోరిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,పట్టణ కార్యదర్శి ఎండీ జాఫర్,టౌన్ నాయకులు మాడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీను,మండల నాయకులు జానీ,చెన్నూరి శ్రీను, తదితరులు పాల్గోన్నారు.



## ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవం

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : ఆయుధ పూజ అంటే పని ముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. దసరా వేడుకల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జంట సర్కిళ్లైన కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాలలో నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ కలుగుతుంది

* **ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : శ్రీ దుర్గ మాత దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ కలుగుతుందని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విజయదశమి మహోత్సవంలో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు నిర్వహించిన అద్భుతమైనటువంటి శ్రీ దుర్గామాత దేవి పాసుపతం హోమం లో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి , లీడర్ కొలన్ నరసింహారెడ్డి , ధర్మపత్ని పద్మమ్మ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో తొమ్మిదవ రోజు హోమం పూర్తి చేశామన్నారు. దృష్టి దోష నివారణ, ప్రయోగ పాదా నివారణ కలుగును. అన్నింట విజయం లభించునన్నారు. ప్రజలుకు సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ బాధా నివారణ కలగాలని,అన్నింట విజయం లభించాలన్నారు. అదేవిధంగా భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి,కడియాల ఇందిరా,బొర్రా అశోక్,బొర్రా చందు,కొలన్ మహిపాల్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామానాయుడు, కృష్ణ , నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

* **పోలీస్ దత్తు, శివానీ దంపతుల ప్రత్యేక పూజలు...**
* **అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ...**
* **దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అందోలు మండలంలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. 9వ రోజు అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో భాగంగా మొదటగా గణపతి పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు వంటి పూజా కార్యక్రమాలను పురోహితులు ఆనంద్ శర్మ ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా పోలీస్ దత్తు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ముదురు ఎరుపు రంగు చీరను అమ్మ వారికి అలంకరించి పొంగలి, పెరుగు అన్నం, పులిహోర ను నైవేద్యంగా సమర్పించారు. నవరాత్రి వేళ దుర్గాదేవిని పూజించడం ద్వారా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భావిస్తూ, సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ అని అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఉండాలని కోరుకున్నట్లు పోలీస్ దత్తు తెలిపారు. పురోహితులు మాట్లాడుతూ దుర్గే దుర్గతినాశని'... ఈ రోజున అమ్మవారి దర్శనంతో దుర్గతుల నుంచి తప్పించుకోవచ్చని, పంచ ప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గారూపం మొదటిదన్నారు. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించడంతో పాటు సర్వత్రా విజయం ప్రాప్తిస్తుందనీ పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి

* **అవాంఛనీయ ఘటనలు జరగకుండా వేడుకల్లో పటిష్ట బందోబస్తు**
* **ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సద్దుల బతుకమ్మ పండుగ ముస్తాబాద్ మండల ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ కోరారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై వేధింపులు జరగకుండా మఫ్టీలో పోలీసులు విధులు నిర్వహిస్తారని, మహిళలను తాకడం, ఫోటోలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించడం వంటి చర్యలను అత్యంత తీవ్రంగా పరిగణించి, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ సందర్భంగా డీజే లకు అనుమతి లేదని, కేవలం మైక్, స్పీకర్లు మాత్రమే వినియోగించవచ్చనీ తెలిపారు. ప్రజలందరూ పోలీస్ విభాగానికి సహకరించి, భద్రతా సూచనలను పాటించి, సద్దుల బతుకమ్మ పండుగను విజయవంతంగా, ఎటువంటి ఘటనలూ జరగకుండా నిర్వహించుకోవాల్సిందిగా కోరారు.

## ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడు ప్రభుదయాళ్

* **అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి**
* **ఐటీడీఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘన సన్మానం**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:బహుముఖ ప్రజ్ఞాశాలిగా, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలివిడిగా ఉంటూ వారిలో స్ఫూర్తి నింపిన వ్యక్తి డాక్టర్ ప్రభుదయాళ్ అని ఐటీడీఏ ఉపాధ్యాయులు కొనియాడారు. కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గతనెల పదవీ విరమణ పొందిన డాక్టర్ ప్రభుదయాళ్‌ను పాడేరు, సీతంపేట, రంపచోడవరం ఐటీడీఏ లకు చెందిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం గిరిజన బిఈడి కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వీరంతా గురుభక్తిగా అరకులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు దయాళ్ చేసిన సహాయం, మార్గదర్శకత్వం పట్ల సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలాదిమంది ఆయన వద్ద విద్యాభ్యాసం చేసి ప్రభుత్వ కొలువులు సాధించారని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ పాల్గొని దయాల్‌ను ఘనంగా సన్మానిస్తూ, విద్యారంగానికి, మరీ ముఖ్యంగా ఏజెన్సీ విద్యారంగానికి ఇంకా తన సేవలు అందిస్తూ, సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలపతి, డిఎం కిష్ణ బాబు, సీఐ డాలి బాబు, వందల సంఖ్యలో గిరిజన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుర్గభవాని ఆలయం వద్ద మహా అన్నదానం...

* **దండు రుక్కమ్మ, చెంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహణ...**
* **వేలాదిగా పాల్గొన్న గ్రామస్తులు...**

అందోలు,ప్రజాస్ఫూర్తి : భారతీయ సాంప్రదాయంలో అన్నదానం కార్యక్రమం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. "అన్నదానం మహాదానం" అనే సూక్తికి నిదర్శనగా దేవాలయాల, జాతరల ఉత్సవాల సందర్భాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించడం ఒక మహత్తర సంప్రదాయంగా కొనసాగుతోంది. దీనిలో భాగంగానే అందోలు మండలం లోని కన్ సాన్ పల్లి గ్రామంలో దుర్గాభవానీ ఆలయం వద్ద బుధవారం స్థానిక గ్రామ వాస్తవ్యులు దండు రుక్కమ్మ చంద్రయ్య దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు వేలాదిగా తరలివచ్చి భోజనం చేశారు. అన్నదానంలో ప్రధాన పాత్ర పోషించిన వారి కుటుంబ సభ్యులు , గ్రామ యువకులు భక్తిశ్రద్ధలతో భోజనం వడ్డిస్తూ, ప్రతి ఒక్కరూ తృప్తిగా భోజనం చేసేలా చూసుకున్నారు. వారి సేవా తపన భక్తుల ప్రశంసలు అందుకున్నారు.దేవుని సన్నిధిలో భోజనం చేయడం ఒక గొప్ప అదృష్టం" అని పలువురు పేర్కొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడె: జిల్లాలో జరగనున్న రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ) నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. ప్రతి అభ్యర్థి కమిషన్ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే సభలు వంటి కార్యకలాపాలు నిషితంగా పర్యవేక్షించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయబడతాయని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ప్రచార పత్రాలు ముద్రించే వారు తమ ఫోన్



నెంబర్ తప్పనిసరిగా ముద్రించాలన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేస్తూ, పార్టీలు సమావేశాలకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, కాంగ్రెస్ అజ్మీర సురేష్, బీఆర్ఎస్ అనుదీప్, సిపిఐ శ్రీనివాస్, బీజేపీ నోముల రమేష్, సిపిఐ(ఎం) సత్యనారాయణ, సిపిఐ(ఎం సి) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

*** ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ హెచ్చరించారు. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో అధిక ధరలకు మద్యం అమ్ముతున్న నారాయణపురం చంద్రంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చంద్రం వద్ద నుంచి రూ.7520విలువజేసే లిక్కర్, బీర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనుమతి లేకుండా లిక్కర్ అమ్మినా, అధిక ధరలకు విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

*** సింగరేణి సి అండ్ ఏండిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సి అండ్ ఏండిని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముందుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫిసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిధిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు.సింగరేణి కార్మిక వాదాలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాదాల్లో శిధిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

## కేబినెట్ భేటీ సమయంలో స్వల్ప మార్పులు.. నోట్ విడుదల చేసిన సీఎస్ విజయానంద్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అక్టోబర్ 3న వెలగపూడిలోని సచివాలయంలో ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ నిర్వహించబోతున్నారనే విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటచేసుకుంది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా ఆ సమావేశాన్ని ఉదయం 11 గంటలకు బదులుగా మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లుగా సీఎస్ విజయానంద్ ఇవాళ ఓ నోట్ విడుదల చేశారు. మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు సమయం మార్పులను గమనించి కేబినెట్ భేటీకి హాజరు కావాలని సీఎస్ ఆ నోట్‌లో పేర్కొన్నారు.

## దుర్గమ్మకు సింధూరపు మొక్క అందజేసిన ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా, రామవరం శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం ప్రాంగణంలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం వద్ద, అమ్మవారికి సింధూరపు మొక్కతో పూజ చేయాలని అక్కడున్న దుర్గభవాని మాల వేసుకున్న స్వాములను కోరింది. నైనిక రజువా గత ఏడాది ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం స్ఫూర్తిగా, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ వద్ద హరిత దీక్ష తీసుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - "ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి. అదే మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చింది.





## కాకతీయ నగర్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

మల్కాజ్గిరి, (ప్రజాస్ఫూర్తి) : మల్కాజిగిరి నియోజకవర్గం కాకతీయ నగర్ కాలనీ లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.. ప్రతి ఏటా వచ్చే తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవానికి ప్రతీకమైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలను తీసుకొచ్చి ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా నాయకురాలు అంజలీదేవి మహిళలకు అందరికీ సుమారు 200 చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీతశేఖర్ యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## అన్నదానం.. ఐక్యతను పెంపొందిస్తుంది

**- బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: అన్నదానం.. సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ నాయకుడు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ దుర్గా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అన్నదానంతో సేవా భావంతో పాటు సమాజంలో ఐక్యత పెంపొందుతుందన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్, మార్గం నరసింహ, దుర్గా యూత్ అధ్యక్షుడు మార్గం స్వామి, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మొగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణి కాంటాక్ట్ కార్మికులకి లాభాల బోనస్ లో 5500 సత్వరమే ఇవ్వాలి

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన చాలీచాలని బోనస్ 5500 వెంటనే కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జీతాలు వెంటనే చెల్లించాలని ప్రకటించిన బోనస్ వెంటనే కార్మికుల ఖాతాలో వేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 20000 ఇవ్వాలని పోరాటం చేస్తున్నప్పటికీ అట్టి విషయాన్ని పెడచెవిన పెడుతున్న యాజమాన్య, ప్రభుత్వ వైఖరి సరైనది కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ పట్ల గౌరవం లేకపోవడంతో వారి శ్రమను గుర్తించకపోవడం వల్ల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన 5500 బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## విశాఖ సదస్సుకు రండి.. దక్షిణ కొరియాలో ప్రముఖ సంస్థలను ఆహ్వానించిన ఏపీ మంత్రులు



అమరావతి: దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు వివరించిన మంత్రులు, విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## కూటమి ప్రభుత్వం సహకారంతో క్షేమంగా విడుదలయ్యాం

**: కాకినాడ మత్స్యకారులు**

కాకినాడ: శ్రీలంక జాఫ్నా జైలు నుంచి నలుగురు మత్స్యకారులు కాకినాడ చేరుకున్నారు. నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, 52 రోజులు అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరారు. ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాధపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. శ్రీలంకలోని భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు దిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరపున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు. గురువారం నలుగురు మత్స్యకారులు జైలు నుంచి విడుదలకాగా.. బోట్లలో సముద్రమార్గంలో ఇవాళ కాకినాడ చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ స్థానికులు కాకినాడ చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం సహకారంతో క్షేమంగా విడుదలయ్యామని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై వైభవంగా బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్: బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ‘‘కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం’’ అని పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం నివాసంలో బీసీ నేతల కీలక సమావేశం



హైదరాబాద్: మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో బీసీ నేతల కీలక సమావేశం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, పలువురు ఎమ్మెల్యేలు సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు. న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు జరిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని నేతలు ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఇక్కడ కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయి. తమిళనాడులో ఇటీవల కోర్టు తీర్పు గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని ఉందని, ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయని నేతలు భావిస్తున్నారు.

## వినూత్న నిరసన.. కాంగ్రెస్ ‘బాకీ కార్డు’ విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు




సిద్దిపేట టౌన్: రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని.. రోడ్లు వేయకుండా ఫ్యూచర్‌సిటీకి ఆరులేన్ల రహదారికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరుగ్యారంటీలకు టాటా చెప్పిన రేవంత్‌రెడ్డి విలువైన భూములను విక్రయిస్తూ లంకె బిందెల వేట సాగిస్తున్నారని విమర్శించారు. మార్పు.. మార్పు అంటూ రాష్ట్ర ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. సిద్ధిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన అనంతరం ఆయన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలవుతున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మాటిమాటికీ మహిళలను కోటీశ్వరులను చేస్తానంటూ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోని వర్గమంటూ లేదని విమర్శించారు. తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నామంటూ బిహార్ ప్రజలను కూడా రాహుల్‌గాంధీ మోసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీరైతుకు రూ.75 వేలు, ప్రతీ మహిళకు రూ.44 వేలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలువుతున్నా ఒక్క హామీని నెరవేర్చలేదని, అదే విషయాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పార్టీకి ఉరితాడు కాబోతుందన్నారు. ఇందుకోసం భారాస నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని, పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతీఇంటికీ ఈ కార్డును అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలన్నారు. కార్డుపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఒక్కొక్కరికీ ఎంత బాకీ పడ్డారో ఇచ్చాకే కాంగ్రెస్ నాయకులు ఓట్లడగాలన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రూ.6కోట్ల విలువైన గంజాయి స్వాధీనం




హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో వాహనాన్ని తనిఖీ చేయగా.. భారీగా గంజాయి పట్టుబడింది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.6కోట్ల వరకు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వాహనంతో పాటు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.

## నిరుద్యోగుల కలలు.. నేడు నిజమవుతున్నాయి: మంత్రి



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నిజం చేస్తోందని అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్1కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలన్నా, పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్1 పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్1, గ్రూప్2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు.

## గోరటి వెంకన్న, ప్రేమ్‌రావత్‌కు గౌరవ డాక్టరేట్లు.. ప్రదానం చేసిన గవర్నర్



హైదరాబాద్: అంబేద్కర్ వర్సిటీ 26వ స్నాతకోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. సాహిత్య విభాగంలో చేస్తున్న సేవలకు గాను ప్రముఖ రచయిత గోరటి వెంకన్నతో పాటు ప్రఖ్యాత శాంతి విద్యా ప్రచారకులు ప్రేమ్ రావత్‌కు గౌరవ డాక్టరేట్లను గవర్నర్ ప్రదానం చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచడం, నేరాల శాతం తగ్గించేందుకు కృషి చేస్తునందుకు గాను ప్రేమ్ రావత్ డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా 86 మంది విద్యార్థులకు బంగారు పతకాలతోపాటు 60,288 మందికి పట్టాలను ప్రదానం చేశారు. అలాగే 203 మంది ఖైదీలకు డిగ్రీ పట్టాలిచ్చారు. వారిలో ఇద్దరు బంగారు పతకాలను అందుకున్నారు.

## తల్లిని గుర్తు తెచ్చుకుని కన్నీళ్లు పెట్టుకున్న డీజీపీ జితేందర్



హైదరాబాద్: డీజీపీ జితేందర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని తెలంగాణ పోలీసు అకాడమీలో ఘనంగా నిర్వహించారు. పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైబర్ క్రైమ్, నార్కోటిక్స్‌పై కఠిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. కొన్ని సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించామని.. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని వివరించారు. ‘‘డీజీపీగా అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గత 15 నెలల్లో శాంతి భద్రతలను అదుపులోకి తీసుకువచ్చాం. రాష్టవ్యాప్తంగా క్రైమ్ రేట్ తగ్గించడానికి అనేక చర్యలు చేపట్టాం. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుకు మంచి గుర్తింపు వచ్చింది. నార్కోటిక్స్, సైబర్ క్రైమ్‌లతో నిరంతరం యుద్ధం చేస్తున్నాం. బెట్టింగ్ మాఫియాపై లోతుగా దర్యాప్తు చేపట్టాం. దేశవ్యాప్తంగా అనేక చోట్ల సోదాలు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకం’’ అని జితేందర్ అన్నారు. ఉద్యోగ రీత్యా కుటుంబానికి, బంధువులకు దూరంగా ఉండాల్సి వచ్చిందని జితేందర్ పేర్కొన్నారు. తాను తల్లి, తండ్రి ఇద్దరినీ కోల్పోవడం చాలా బాధ కలిగించిందన్నారు. ఈ సందర్భంగా తన తల్లిని గుర్తు తెచ్చుకుని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు

## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ: రాజ్‌నాథ్ సింగ్



త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు. ‘‘మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది. ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి. అందుకోసం రక్షణశాఖ నుంచి సాధ్యమైన మద్దతు లభిస్తుంది. అలాగే చర్చలు ఉండాలి. ఆ చర్చల వేళ నాయకత్వ పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సంస్కరణలు ఎందుకు అవసరమో ప్రతి అడుగులోనూ స్పష్టంచేయాల్సి ఉంటుంది. ప్రతి సంస్కరణ ప్రాధాన్యాన్ని ఉద్యోగి అర్థం చేసుకున్నప్పుడే అది విజయవంతమవుతుంది. ఇతర దేశాల నుంచి ఉత్తమ పద్ధతులను మనం అందిపుచ్చుకోవచ్చు. అదే సమయంలో ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. వాటి ఆధారంగానే పరిష్కారాలు ఉండాలి’’ అని మంత్రి వెల్లడించారు.

## వరి సేకరణకు నిబంధనలు సవరించాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణకు కేంద్రం అనుమతి ఇవ్వాలని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అధిక సేకరణ లక్ష్యాలను అత్యవసరంగా సవరించాలని, డెలివరీ నిబంధనలను సడలించి, అదనపు నిల్వ, రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల వరిని సేకరించాలని, తెలంగాణ చరిత్రలో కానీ దేశంలోని ఏ ఒక్క రాష్ట్రంలోనూ అత్యధికంగా ఉంటుందన్నారు. గత రికార్డు 67 లక్షల మెట్రిక్ టన్నులు కాగా అందులో 45-50 లక్షల మెట్రిక్‌టన్నులు సన్నవరి, 30-35 లక్షల మెట్రిక్‌టన్నుల దొడ్డు వరి ఉందన్నారు. క్వింటాలుకు రూ.2,389 కనీస మద్దతు ధర నిర్ణయించిన తర్వాత 80 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు దాదాపు రూ. 20 వేల కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. బోనస్ చెల్లింపులు, రవాణా ఖర్చులతో రూ. 24 వేల నుంచి రూ. 26 వేల కోట్ల మధ్య పెరుగుతుంది. దేశంలో ఎక్కడైనా ఒకే పంట వరి పంట కోసం ఖర్చు చేయాల్సిన అత్యధిక మొత్తం ఇదేనన్నారు. కేఎంఎస్ 202425 కోసం సీఎంఆర్‌డెలివరీ గడువును 12 నవంబర్ 2025 వరకు పొడిగిస్తూ, పార్బాయిల్డ్ రైస్‌గా మాత్రమే సరఫరాను తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

# చెన్నైలోని తొమ్మిది విదేశీ ఎంబసీలకు బాంబు బెదిరింపులు

చెన్నై (ప్యారిస్): చెన్నైలోని 9 విదేశీ ఎంబసీలకు బాంబు బెదిరింపు మెయిల్స్ కలకలం సృష్టించాయి. మంగళవారం చెన్నైలోని తేనాంపేటలోని అమెరికా కాన్సులేట్ సహా సింగపూర్, కొరియా , స్వీడన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, బ్రిటన్ మొదలైన 9 ఎంబసీలకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. కరూర్ తొక్కిసలాట ఘటన, డీఎంకే మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పేరును ప్రస్తావిస్తూ పది వేరువేరు ఈమెయిల్ ఐడీలతో డీజీపీ కార్యాలయానికి ఈ బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. విదేశీ ఎంబసీలకు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అన్ని కాన్సులేట్‌లలో బాంబు స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌ల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెన్నై పోలీసులు పేర్కొన్నారు.



కాన్సులేట్‌ల చుట్టూ భద్రతను పెంచినట్లు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

*** ముంబయి-ఢిల్లీ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు**

ముంబయి నుంచి ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానానికి మంగళవారం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. 200ల మంది ప్రయాణికులు ఉన్న విమానం గాల్లో ఉండగా బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు ఢిల్లీ విమానాశ్రయ అధికారులకు సమాచారమిచ్చారు. పైలట్లు విమానాన్ని సురక్షితంగా ఢిల్లీలో ల్యాండ్ చేసిన అనంతరం గాలింపు చర్యలు చేపట్టగా ఎటువంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మన మిత్ర దేశాలు ప్రతిసారీ సాంకేతికతను పంచుకోవు: ఎయిర్ మార్షల్ ఏకే భారతి



మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశీయంగా ఆయుధాలు, క్షిపణుల తయారీని ప్రోత్సహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని.. మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదన్నారు. కాబట్టి భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమన్నారు. దీనికోసం దేశంలో పరిశోధనలు, అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏరో టెక్ ఇండియా 2025 కార్యక్రమంలో ప్రసంగించిన భారతి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం స్వదేశీ ఆయుధ తయారీ చాలా తక్కువ మొత్తంలో.. నెమ్మదిగా కొనసాగుతోందని ఎయిర్ మార్షల్ భారతి అన్నారు. ఇలాగేఉంటే భవిష్యత్తులో ఇతర దేశాలతో పోటీపడడం కష్టమవుతుందన్నారు. భవిష్యత్తు యుద్ధాలలో గెలుపొందాలంటే కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాలలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని సాధించాలని.. ఇందుకు భారత్ మరింత దూకుడుగా వ్యవహరించాల్సి ఉందన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత వేగవంతమవ్వాలని సూచించారు. స్వదేశీ ఆయుధాలను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ అది చాలా నెమ్మదిగా జరుగుతుందన్నారు. డ్రోన్లు, మానవరహిత వ్యవస్థలు, ఏఐ సాంకేతిక భవిష్యత్తును శాసిస్తాయని.. రోబోలు మానవులతో కలిసి పోరాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ ఆయుధాల శక్తిని ప్రపంచదేశాలు చూశాయని.. అదేవిధంగా మరిన్ని ఆయుధాల తయారీకి నడుం బిగించాలన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోడాన్ని తగ్గించుకోవాలని సూచించారు. దేశంలో యుద్ధ విమానాలు, ఎయిర్ టు ఎయిర్ క్షిపణులు, స్టాండ్ ఆఫ్ ఆయుధాల కొరత తీవ్రంగా ఉందన్నారు. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలోఉంచుకొని వాటి తయారీకి చర్యలు తీసుకోవాలని.. రక్షణరంగాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పేర్కొన్నారు.

## కరూర్ తొక్కిసలాటకు బాధ్యులెవరు..? హేమా మాలిని

తమిళనాడులోని కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని హేమా మాలిని నేతృత్వంలోని భాజపా ఎంపీల బృందం పరిశీలించింది. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఈ బృందం.. విషాద ఘటనకు దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకుంది. స్టార్ హీరో ప్రచార సభకు ఇరుకైన ప్రాంతాన్ని ఎంపిక చేయడంపై విమర్శలు గుప్పించిన బృందం.. ఈ తొక్కిసలాటకు 'బాధ్యులెవరు?' అనేదే ప్రశ్న అని పేర్కొంది.



**అనుమానాలు..!**

''తొక్కిసలాట ఘటన ప్రాంతాన్ని పరిశీలించాం. అసలేం జరిగిందనే విషయాన్ని బాధిత కుటుంబాలను అడిగి తెలుసుకున్నాం. ఏ రాజకీయ ప్రచార సభలోనూ ఇటువంటి తొక్కిసలాట సంభవించలేదు. స్టార్ హీరో సభకు ఇరుకైన సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం సరికాదు. బాధితులు ఇంకా కోలుకోలేదు. మెరుగైన వైద్యం అందుతోంది'' అని హేమా మాలిని పేర్కొన్నారు. విశాల ప్రాంగణాన్ని కేటాయిస్తే ఈ విషాదం జరిగేది కాదన్న ఆమె.. ఇరుకైన వేదిక, కరెంటు కట్ చేయడం వంటివి అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇవి అసాధారణంగా కనిపిస్తున్నాయని హేమా మాలిని అభిప్రాయపడ్డారు. మరో ఎంపీ అనురాగ్ ఠాకుర్ మాట్లాడుతూ.. విజయ్ ప్రచార సభకు ఏర్పాట్లు చేయడంలో తమిళనాడు పోలీసులు నిర్లక్ష్యంగా వహించినట్లు కనిపిస్తోందన్నారు.

*** బాధిత కుటుంబాలను కలుస్తాం - టీవీకే**

త్వరలోనే బాధిత కుటుంబాలను కలుస్తామని టీవీకే నేత అధవ్ అర్జున వెల్లడించారు. ప్రస్తుతానికి ఎక్కువగా మాట్లాడలేనని, బాధిత కుటుంబాలతో కలిసి తమ సుదీర్ఘ ప్రయాణం కొనసాగుతుందన్నారు. ఇప్పటికే టీవీకే తరఫున బాధితులకు రూ.20లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేతపై రాజకీయ దుమారం

ఒలింపియన్, మాజీ హాకీ ఆటగాడు మహమ్మద్ షాహిద్ ఇంటిలో కొంతభాగాన్ని వారణాసి అధికారులు కూల్చేశారు. ఇది కాస్త రాజకీయ దుమారం రేపుతోంది. ఈ చర్యను ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని అధికార భాజపాపై మండిపడుతున్నాయి. 1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందాడు. కాగా షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ ఇంటిలోని కొంత భాగాన్ని అధికారులు బుల్డోజర్లతో కూల్చివేశారు. ఈక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ అధికార ప్రభుత్వంపై మండిపడ్డారు. 'పద్మశ్రీ మహమ్మద్ షాహిద్‌రాయ్ ఇంటిని భాజపా ప్రభుత్వం నేలమట్టం చేసింది. ఇది కేవలం ఇల్లు కాదు, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనం. కాశీలోని ప్రముఖులను అవమానించే భాజపా ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భాజపా బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేవంటూ మండిపడ్డారు.



## ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ



విజయవాడ: ఎగువ రాష్ట్రాల నుంచి ప్రకాశం బ్యారేజికి భారీగా వరద నీరు చేరుతోంది. వరద ఉద్ధృతితో కృష్ణానది నిండుకుండలా మారింది. దీంతో బ్యారేజీ 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికే లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. బ్యారేజీలో ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 6.69లక్షలుగా ఉంది. బ్యారేజీ వద్ద ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బెరం పార్క్ వద్ద అప్రమత్తమైన పర్యాటకశాఖ సిబ్బంది ల్యాన్‌లోకి వరద నీరు రావడంతో అడ్డుగా ఇసుక బస్తాలు వేశారు. వరద ఉద్ధృతి మరింత పెరిగితే ఏం చేయాలనే దానిపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చిస్తున్నారు.

## అణు బ్లాక్‌మెయిల్‌కు భారత్ భయపడదు: సీడీఎస్ అనిల్ చౌహాన్



భవిష్యత్తులో యుద్ధాల స్వభావం పూర్తిగా మారిపోనుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. భవిష్యత్తులో అణు బెదిరింపులు, రేడియో ధార్మిక పదార్థాల ప్రయోగాలు వంటి వాటిని ప్రచంచదేశాలు యుద్ధతంత్రాలుగా వినియోగించే అవకాశం ఉందన్నారు. అలాంటివాటిని ఎదుర్కోవాలంటే అణ్వాయుధాల నుంచి వచ్చే రేడియో ధార్మిక కాలుష్యంతో డీల్ చేయడంపై భారత్‌లో శిక్షణనివ్వాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాలన్నారు. మిలిటరీ నర్సింగ్ సర్వీసెస్ 100 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవంలో ప్రసంగిస్తూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఇతరదేశాల నుంచి వచ్చే అణు బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడాలంటే భారత్ అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని అనిల్ చౌహాన్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ప్రధాని మోదీ తమతో మాట్లాడుతూ.. భారత్ అణు బెదిరింపులకు ఎన్నడూ భయపడకూడదని చెప్పినట్లు అనిల్‌చౌహాన్ తెలిపారు. అందుకు అనుగుణంగా దేశంలో రక్షణ వ్యవస్థను, ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలు భారీగా అణ్వాయుధాల తయారీని చేపడుతున్నాయన్నారు. 1926లో స్థాపించిన మిలిటరీ నర్సింగ్ సర్వీస్ వందేళ్లుగా దేశ సైన్యానికి అందిస్తున్న సేవలను అనిల్ చౌహాన్ కొనియాడారు. సైనికులు యుద్ధాల్లో ఉన్నా, సముద్రాలపై ఓడల్లో ఉన్నా, నర్సింగ్ సిబ్బంది అన్ని అడ్డంకులకు ఎదురెళ్తూ వారిని కాపాడుతున్నారని అన్నారు.

## కరూర్ తొక్కిసలాటపై ఫేక్ న్యూస్.. యూట్యూబర్ అరెస్ట్

సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి పెరిగింది. ఈ ఘటనపై చర్యలు చేపట్టిన పోలీసులు తాజాగా ఓ యూట్యూబర్‌ను అరెస్టు చేశారు. విజయ్ ర్యాలీలో జరిగిన ప్రమాదంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న తమిళనాడు యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. రెడ్‌పిక్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్న జెరాల్డ్ తొక్కిసలాట ఘటనకు సంబంధించినదని చెబుతూ.. నకిలీ కంటెంట్‌ను తన ఛానల్‌లో ప్రచారం చేశారు. టీవీకే పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టేలా జెరాల్డ్ నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ ఘటనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నందుకు మరో 25 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. వారందరినీ కూడా అరెస్టు చేసే అవకాశం ఉంది. ప్రజాశాంతికి భంగం కలిగించే, ఉద్రిక్తతలను రేకెత్తించేలా సోషల్ మీడియాలో కంటెంట్ షేర్ చేస్తున్నందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

*** నేపాల్‌లోలా యువత తిరగబడాలంటూ టీవీకే నేత పోస్టు**

విజయ్ ర్యాలీలో కుట్రపూరితంగానే తొక్కిసలాట జరిగేలా చేశారని టీవీకే నేతలు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో తమపై కుట్రలకు పాల్పడుతున్న రాష్ట్రప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే నేపాల్ మాదిరిగా తమిళనాడు యువత తిరగబడాలని టీవీకే జనరల్ సెక్రటరీ ఆధవ అర్జున సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. శ్రీలంక, నేపాల్‌లోలాగా ఇక్కడ కూడా యువత ఉద్యమానికి నాయకత్వం వహిస్తారని.. ఆ ఉద్యమమే ప్రభుత్వం మార్పునకు కారణం కానుందని అందులో పేర్కొన్నారు. దుష్టపాలకుల పాలనలో చట్టాలు అదేవిధంగా ఉంటాయన్నారు. ఆధవ అర్జున చేసిన పోస్టుపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో వెంటనే పోస్టును డిలీట్ చేశారు.

## త్వరగా రిప్లై ఇవ్వండి.. లేదంటే..! హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక

గాజాలో యుద్ధం ముగింపునకు తాము సూచించిన శాంతి ఫార్ములాపై హమాస్ స్పందన తెలియజేసేందుకు మూడు, నాలుగు రోజులు గడువు ఇస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ ఒప్పందానికి అంగీకరించకుంటే ముగింపు విషాదంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే అంశంపై వైట్‌హౌస్ బయట మీడియాతో మాట్లాడారు. ''ఈ ప్రతిపాదనపై భాగస్వామ్య పక్షాలన్నీ స్పందించాయి. ఇజ్రాయెల్ సహా అరబ్ దేశాలు అంగీకరించాయి. ముస్లిం దేశాలు కూడా ఓకే చెప్పాయి. హమాస్ స్పందన కోసం వేచి చూస్తున్నాం. వారు అంగీకరిస్తారో లేదో తెలియదు. మూడునాలుగు రోజులు వేచి చూద్దాం. ఒకవేళ అంగీకరించకుంటే ముగింపు చాలా విషాదంగా ఉంటుంది. ఇజ్రాయెల్ ఏం చేయాలో అది చేస్తుంది'' అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. కాల్పుల విరమణగా పేర్కొంటున్న ఈ శాంతి ఒప్పందం ప్రకారం.. 72 గంటల్లో బందీలను హమాస్ విడిచిపెట్టాలి. ఇజ్రాయెల్ కూడా క్రమంగా గాజా నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకునేలా ప్రతిపాదనలు చేశారు. అయితే, దీనిపై హమాస్ చర్చలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. రాజకీయ, సైనిక నాయకత్వంతో సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, సంక్లిష్టతల కారణంగా వీటికి మరిన్ని రోజులు పట్టే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్ గాజా సంక్షోభంపై ట్రంప్ సూచించిన శాంతి ప్రణాళికపై భారత్ ఇప్పటికే స్పందించింది. ట్రంప్ ప్రతిపాదనను స్వాగతించిన ప్రధాని మోదీ.. దీర్ఘకాలిక శాంతికి మార్గమని అన్నారు. ఫ్రాన్స్, ఇటలీ ప్రధానులు కూడా ట్రంప్ ప్రణాళికకు మద్దతు ప్రకటించారు. హమాస్ మాత్రం తమవద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను వదిలేయడానికి సిద్ధంగా ఉన్నామని, ట్రంప్ సూచించిన ప్రణాళికపై మాత్రం అధ్యయనం చేసి అభిప్రాయం వెల్లడిస్తామని చెబుతోంది.



## వరుసగా ఎనిమిదో రోజు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం వరుసగా ఎనిమిదో రోజు మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాలు తప్పలేదు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,541.77 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం వరకు మళ్లీ కోలుకున్నా కొద్దిసేపటికే మళ్లీ తగ్గాయి. ఇంట్రాడేలో 80,677.82 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,201.15 పాయింట్లకు చేరింది.

చివరకు 97.32 పాయింట్లు తగ్గి.. 80,267.62 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 23.80 పాయింట్లు తగ్గి 24,611.10 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,970 షేర్లు లాభపడగా.. 1,939 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రికల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ఇక ఇంటర్‌గ్లోబ్ ఏవీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బజాజ్ ఆటో, లార్సెన్ నష్టపోయాయి.

## ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

### కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత



**న్యూయార్క్:** టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. ఫర్నిచర్, కలపపై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను ప్రకటించారు. ఈ టారిఫ్‌లు అక్టోబరు 14 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు.

మరోవైపు అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై 100 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా సోమవారం ప్రకటించారు. విదేశాలలోని పోటీదారులు అమెరికన్ సినీ వ్యాపారాన్ని కొల్లగొడుతున్నారని ట్రంప్ తెలిపారు. పసిబిడ్డ నుంచి చాక్లెట్ చోరీ చేసిన విధంగానే ఇతర దేశాలు అమెరికా సినీ నిర్మాణ వ్యాపారాన్ని చోరీ చేస్తున్నాయి అని ట్రంప్ ఆరోపించారు. బలహీన, అసమర్థ గవర్నర్ కారణంగా ప్రత్యేకంగా కాలిఫోర్నియా తీవ్రంగా నష్టపోయింది అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఎన్నటికీ పరిష్కారం కాని ఈ సుదీర్ఘ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై 100 శాతం సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు.

## ట్రంప్ దెబ్బకు మార్కెట్ విలవిల..

### బలపడిన డాలర్.. కనిష్ట స్థాయికి రూపాయి!



**న్యూఢిల్లీ:** భారతదేశం-అమెరికా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా డాలర్ మళ్ళీ బలపడింది. దీంతో మంగళవారం (సెప్టెంబర్ 30) భారతీయ మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యాయి. ఈ ఎఫెక్ట్ కారణంగా భారత రూపాయి విలువ ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా కనిష్ట స్థాయికి చేరుకుంది. డాలర్‌తో పోల్చితే రుపాయి విలువ 88.80 వద్ద ముగిసింది.

భారత రూపాయి మంగళవారం (సెప్టెంబర్ 30) కొత్త ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. కొద్ది రోజుల క్రితం నెలకొల్పిన మునుపటి రికార్డును అధిగమించింది. భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య వివాదాలు అమెరికా డాలర్ కు బలమైన డిమాండ్ ను పెంచాయి. ఇది రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచింది. డాలర్ తో పోలిస్తే భారత కరెన్సీ రూ. 88.80 కు పడిపోయింది. గత వారం కనిష్ట స్థాయి 88.7975 కంటే దిగువకు పడిపోయింది.

డాలర్ మరోసారి బలమైన పునరాగమనం చేసింది. ఇది భారత రూపాయిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. మంగళవారం, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 88.80కి పడిపోయింది. ఇది ఇప్పటివరకు అత్యంత కనిష్ట స్థాయి. గత వారం నెలకొల్పిన రికార్డును ఈసారి బద్దలు కొట్టింది. ఈ క్షీణతకు అతిపెద్ద కారణం భారతదేశం-యునైటెడ్ స్టేట్స్ మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమంటున్నారు ఆర్థిక నిపుణులు. దీని వల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగింది. ఇతర దేశాల కరెన్సీలతో పాటు రూపాయి కూడా క్షీణించింది.

భారతదేశం మాత్రమే కాదు, మొత్తం ఆసియా ఆర్థిక వ్యవస్థపై డాలర్ ప్రభావం చూపింది. రూపాయితో పాటు, ఇతర ఆసియా దేశాల కరెన్సీలు కూడా ప్రభావితమయ్యాయి. దక్షిణ కొరియా, థాయిలాండ్, ఇండోనేషియా, సింగపూర్, చైనా, జపాన్ కరెన్సీలు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇది భారత్ పాటు ఆసియా ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టినట్లు స్పష్టవుతోంది.

గత వారం భారత ఆర్థిక వ్యవస్థను అంతగా ఆకట్టుకోలేకపోయింది. ట్రంప్ మొదట వీసా ఫీజులను పెంచారు. ఇది మన ఐటీ రంగానికి దెబ్బ. ఆ తర్వాత ఆయన భారతీయ ఔషధాలపై పన్నును ప్రకటించారు. దీంతో స్టాక్ మార్కెట్ కుప్పకూలింది మరియు సెన్సెక్స్ వారానికి 2,000 పాయింట్లకు పైగా పడిపోయింది. అటు రూపాయి కూడా 88.7175 వద్ద ముగిసింది. ఇది ఆ సమయంలో దాని అత్యల్ప స్థాయి. ఇప్పుడు, కొత్త రికార్డు బద్దలైంది.

ద్రవ్యోల్బణం పెరుగుతుంది: రూపాయి బలహీనపడినప్పుడు, దిగుమతి చేసుకున్న వస్తువులు మరింత ఖరీదు అవుతాయి. ఇందులో పెట్రోల్, డీజిల్, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, వంట నూనె వంటి వస్తువులపై ప్రభావం చూపుతుంది. రవాణా ఖర్చులు పెరుగుతాయి. మార్కెట్లో ఉన్న ప్రతిదాని ధర పెరుగుతుంది.

ప్రయాణం, సరుకు రవాణా భారం: విదేశాల నుండి చాలా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుంది. రూపాయి పడిపోయినప్పుడు, పెట్రోల్, డీజిల్ మరింత ఖరీదు కానున్నాయి. ఇది బస్సులు, టాక్సీలు, ట్రక్కులపై ప్రభావం చూపుతుంది. మీరు ప్రయాణిస్తున్నా లేదా వస్తువులను ఆర్డర్ చేస్తున్నా, ప్రతిదీ ఖరీదుగా మారుతుంది.

విదేశీ వస్తువులపై ప్రభావం: మనం మందులు, స్మార్ట్‌ఫోన్‌లు, డ్రై ఫ్రూట్స్ సహా అనేక ఎలక్ట్రానిక్స్ వస్తువులను విదేశాల నుండి కొంటాము. రూపాయి బలహీనపడితే, వీటిని దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. సాధారణ ప్రజలు వాటిని భరించలేకుండా పోతుంది.

పెరగనున్న రుణ భారం: రుణాలు తీసుకోవడం మరింత భారం అవుతుంది. ప్రభుత్వం, పెద్ద కంపెనీలు తరచుగా విదేశాల నుండి రుణాలు తీసుకుంటాయి. రూపాయి బలహీనపడినప్పుడు, ఆ రుణాలను తిరిగి చెల్లించడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ఇది ప్రభుత్వ ఖర్చులను పెంచుతుంది. అధిక వడ్డీ రేట్లకు దారితీయవచ్చు. ఇది మీ గృహ రుణం, కారు రుణం, ఇతర రుణ ఈఎంఐలను ప్రభావితం చేయవచ్చు.



# విజయంతో ఆరంభం..

### శ్రీలంకను ఓడించిన భారత్
### అమన్‌జ్యోత్, దీప్తి ఆల్‌రౌండ్ షో
### మహిళల వన్డే ప్రపంచకప్

**గౌహతి:** స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచకప్‌ను భారత జట్టు విజయంతో ఆరంభించింది. మంగళవారం నుంచి మొదలైన ఈ మెగా టోర్నీలో భాగంగా తొలి పోరులో సహ ఆతిథ్య దేశం శ్రీలంకను 59 పరుగుల తేడాతో ఓడించిన భారత్.. టోర్నీలో బోణీ కొట్టింది. వర్షం అంతరాయం వల్ల 47 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఉమెన్ ఇన్ బ్లూ.. 47 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. అమన్‌జోత్ కౌర్ (56 బంతుల్లో 57, 5 ఫోర్లు, 1 సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దీప్తి శర్మ (53 బంతుల్లో 53, 3 ఫోర్లు) అర్ధశతకాలతో రాణించారు. లంక బౌలర్లలో రణవీర (4/46) నాలుగు వికెట్లు పడగొట్టింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో లంక లక్ష్యాన్ని 271గా నిర్దేశించగా ఛేదనలో ఆ జట్టు.. 45.4 ఓవర్లలో 211 రన్స్‌కే చేతులెత్తేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (43) టాప్ స్కోరర్. బ్యాట్‌తో మెరిసిన దీప్తి.. బంతి (3/54)తోనూ రాణించి లంక పనిపట్టింది. స్నేహ్ రాణా (2/54), అమన్‌జోత్ (1/37), క్రాంతి (1/41), తెలుగమ్మాయి శ్రీచరణి (2/37) ప్రత్యర్థిని కట్టడిచేశారు.

#### ఆదుకున్న అమన్, దీప్తి

టాపార్డర్ వైఫల్యంతో 124 పరుగులకే ఆరు కీలక వికెట్లు కోల్పోయిన దశలో భారత జట్టును అమన్‌జ్యోత్, దీప్తి ఆదుకున్నారు. కీలక బ్యాటర్లు విఫలమైన చోట ఈ ఇద్దరూ







ఏడో వికెట్‌కు 103 పరుగుల శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమ్‌ఇండియాకు పోరాడేస్కోరును అందించారు. వన్డేల్లో అద్భుత ఫామ్‌లో ఉన్న వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (8) నాలుగో ఓవర్లోనే నిష్క్రమించడంతో భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కానీ ప్రతీక రావల్ (37), హర్లీన్ డియోల్ (48) రెండో వికెట్‌కు 69 రన్స్ జతచేశారు. అయితే రణవీర.. స్వల్ప వ్యవధిలో ప్రతీక, హర్లీన్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (21)తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (0)ను పెవిలియన్‌కు పంపడంతో జట్టు ఇబ్బందుల్లో పడింది. రిచా ఘోష్ (2) సైతం ఆటపట్టు బౌలింగ్‌లో ఔట్ అవడంతో టీమ్‌ఇండియా కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన అమన్‌జోత్.. దీప్తితో కలిసి పోరాడింది.

లంక స్పిన్నర్లతో పాటు పేసర్లనూ సమర్థవంతంగా ఎదుర్కొని స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. 45 బంతుల్లో అర్ధశతకం పూర్తిచేసుకున్న ఈ మొహాలీ ఆల్‌రౌండర్.. ఆఖర్లో వేగంగా ఆడే క్రమంలో బౌండరీ లైన్ వద్ద విష్మి గుణరత్నె క్యాచ్ పట్టడంతో వెనుదిరిగింది. ఆమె స్థానంలో వచ్చిన స్నేహ్ రాణా (15 బంతుల్లో 28, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. పరిస్థితులకు తగ్గట్టు ఆడిన దీప్తి.. వన్డేల్లో 16వ హాఫ్ సెంచరీని సాధించింది.

#### ఆరంభం అదిరినా..

ఛేదనలో లంకకు మెరుగైన ఆరంభమే దక్కింది. హాసిని (14)ని క్రాంతి ఏడో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేసినా ఆటపట్టు వేగంగా ఆడటంతో 14 ఓవర్లలో ఆ జట్టు 80/1తో మెరుగైన స్థితిలోనే నిలిచింది. కానీ దీప్తి రాకతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 15వ ఓవర్లో ఆమె.. ఆటపట్టును క్లీన్‌బౌల్డ్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చింది. మరో ఎండ్‌లో శ్రీచరణి సైతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో లంక స్కోరువేగం మందగించింది. 23వ ఓవర్లో చరణి.. హర్షిత (29)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. రెండో స్పెల్‌లో బౌలింగ్‌కు వచ్చిన అమన్.. 24వ ఓవర్లో విష్మి (11)ని పెవిలియన్‌కు పంపింది. దీప్తి 27వ ఓవర్లో కవిష (15).. రిచా ఘోష్ చేతికి చిక్కింది. మరుసటి ఓవర్లో ఆమె అనుష్క సంజీవని (6)నీ ఔట్ చేసి లంకను కోలుకోకుండా చేసింది.

## ముంబై చేరుకున్న సూర్య, పాండ్యా..





### విమానాశ్రయంలో ఘన స్వాగతం..

**ముంబై:** ఆసియా కప్‌లో ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు ట్రోఫీ లేకుండానే స్వదేశం వస్తోంది. మెగా టోర్నీ ముగియడంతోటీమిండియా క్రికెటర్లు ఒక్కొక్కరుగా స్వదేశం చేరుకుంటున్నారు. ఫైనల్లో సూపర్ బ్యాటింగ్‌తో పాకిస్థాన్‌కు దడ పుట్టించిన తిలక్ వర్మ సోమవారం రాత్రి హైదరాబాద్‌లో అడుగుపెట్టాడు. ఈ మెగా టోర్నీలో జట్టును గొప్పగా నడిపించిన సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాలు ముంబైలో దిగారు. దాంతో, విమానాశ్రయంలో ఈ స్టార్ ఆటగాళ్లకు హారతిచ్చి, నుదుటన తిలకం పెట్టి.. ఘన స్వాగతం పలికారు అభిమానులు.

ఆసియా కప్‌లో తన మ్యాచ్ ఫీజును పహల్గాం ఉగ్రదాడి బాధితులకు, భారత సైనికులకు ఇస్తానని ప్రకటించిన సూర్యకుమార్ యాదవ్‌ను చూడగానే.. 'భారత్ మాతాకీ జై', 'జయహో టీమిండియా' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మరికొందరు వీళ్లను తమ ఫోన్లలో ఫొటోలు తీస్తూ మురిసిపోయారు. అయితే.. భద్రతా సిబ్బంది త్వరగా సూర్య, పాండ్యాను కారు ఎక్కించి అక్కడి నుంచి పంపించేశారు.

#### తిలక్ చిరస్మరణీయ ఇన్నింగ్స్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ముగిసిన ఆసియా కప్‌లో భారత్ అజేయంగా విజేతగా నిలిచింది. లీగ్ దశలో, సూపర్ -4లో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా.. ఫైనల్లోనూ దాయాదిని మట్టికరిపించింది. 147 పరుగుల ఛేదనలో ఆరంభంలోనే మూడు వికెట్లు పడినా తిలక్ వర్మ (69 నాటౌట్) చరిత్రాత్మక ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.

సంజూ శాంసన్(24, శివం దూబే(33)ల సహకారంతో పాక్ బౌలర్లపై విరుచుకుపడిన తిలక్.. టీమిండియా తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా నిలిచేలా చేశాడు. ఈ మెగా టోర్నీలో కెప్టెన్ సూర్య బ్యాటింగ్‌లో విఫలమైనా కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు.

## భారత్ చేతిలో ఘోర పరాజయం..

### పీసీబీ చైర్మన్ నఖ్వీపై తీవ్ర విమర్శలు.. తొలగించాలని డిమాండ్..!

**న్యూఢిల్లీ:** యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత జట్టు చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయింది. ఆ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాక్ ఓడిపోగా.. భారత క్రికెటర్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా నఖ్వీకి ఇబ్బందులు తప్పలేదు. అయితే, ఓటమి తర్వాత సోషల్ మీడియా వేదికగా అభిమానులు నఖ్వీని వెంటనే బోర్డు చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతిభావంతులైన ఆటగాళ్లను మాత్రమే జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాక్‌కు చెందిన పీటీఐ పార్టీ సీనియర్ నేత మూనిస్ ఎలాహి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రధాని షెబాజ్ షరీఫ్‌కు ధైర్యం ఉంటే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యక్తి తక్కువ సమయంలో పాక్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేశాడని ఆరపించారు. నఖ్వీ నిర్ణయాలు జట్టును బలహీనంగా మార్చాయని.. ఆయనను తక్షణమే తొలగించాలన్నారు. సింధ్ మాజీ గవర్నర్ మొహమ్మద్ జుబైర్ సైతం నఖ్వీని లక్ష్యంగా చేసుకున్నారు. పాకిస్తాన్ అత్యుత్తమ ఆటగాళ్లను





నఖ్వీ జట్టు నుంచి తొలగించారని ఆరోపించారు. పాకిస్తాన్ అత్యుత్తమ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ మొహమ్మద్ రిజ్వాన్‌లను నఖ్వీ జట్టు నుంచి తప్పించారని.. వారి స్థానంలో సల్మాన్ అఘా, హారిస్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేశారని.. ఈ నిర్ణయం పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను పూర్తిగా ఛిన్నాభిన్నం చేసిందని జుబైర్ ఆరోపించారు.

జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కూడా నఖ్వీని ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో పోల్చారు. ఆర్మీ చీఫ్ దేశానికి చేస్తున్నట్లుగానే మొహ్సిన్ నఖ్వీ పాకిస్తాన్ క్రికెట్‌కు కూడా చేస్తున్నాడని విమర్శించారు. భారత ఆటగాళ్లు నఖ్వీతో కరచాలనం చేయడానికి, ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించడం ఒక హెచ్చరిక అని జర్నలిస్ట్ ఉమర్ దరాజ్ గొండాల్ పేర్కొన్నారు. హాకీ తరహాలోనే పాకిస్తాన్‌లో క్రికెట్ పతనమైందని.. నఖ్వీని బిగ్ బాస్‌కి ఇష్టమైన వ్యక్తి కాబట్టి ఆయనను పీసీబీ చైర్మన్‌గా నియమించారని.. రాజకీయ నియామకాలు ముగిసే వరకు, పాకిస్తాన్ క్రికెట్ మెరుగుపడదంటూ వ్యాఖ్యానించారు.

## ఐసీసీ వరల్డ్ కప్ భారత వుమెన్స్ క్రికెట్‌కు టర్నింగ్ పాయింట్

### సచిన్ టెండూల్కర్

**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే వరల్డ్ కప్ భారత వుమెన్స్ క్రికెట్‌కు ఓ టర్నింగ్ పాయింట్ కాగలదని టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డాడు. ఇది కేవలం టైటిల్స్‌ను గెలిచే టోర్నమెంట్ మాత్రమే కాదని, అమ్మాయిలు క్రికెట్‌ను కెరీర్‌గా కొనసాగించాలనే వారి కలలను నెరవేర్చుకునేందుకు ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపాడు. ఇంగ్లండ్ వేదికగా 2017లో జరిగిన ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరుకొని మహిళల జట్టు జాతీయ దృష్టిని ఆకర్షించింది. అయితే, టీమిండియా వుమెన్స్ జట్టు ఇప్పటి వరకు ప్రపంచకప్‌ను గెలువలేదు.

ఈ సారి హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు స్వదేశంలో తొలిసారిగా కప్‌ను గెలిచి చరిత్ర సృష్టిస్తుందని.. మహిళల క్రికెట్‌కు దిశానిర్దేశం చేయగలదని టెండూల్కర్ విశ్వాసం వ్యక్తం చేశాడు. 2017 ప్రపంచ కప్ సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై హర్మన్‌ప్రీత్ కౌర్ అజేయంగా 171 పరుగులు చేయడం తనకు ఇప్పటికీ గుర్తుందని.. షాట్ల ఎంపికలో నిర్భయత్వం, మనసులో స్పష్టత, ఆమె ధైర్యం భారత్‌లో వుమెన్స్ క్రికెట్ ముఖ చిత్రాన్ని మార్చివేశాయని.. జనం మహిళల క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకోవడం ప్రారంభించిన క్షణం అదేనని టెండూల్కర్ తన ఐసీసీ కాలమ్‌లో పేర్కొన్నాడు. హర్మన్‌ప్రీత్ లాగా ఉండాలని బ్యాట్‌ను గట్టిగా పట్టుకునే ఒక అమ్మాయి ఉంటుందని, సాంగ్లిలో స్మృతి మంధాన లాగా కవర్ డ్రైవ్‌లు ఆడాలని మరో అమ్మాయి ఉంటుందని పేర్కొన్నాడు. స్మృతి మంధాన బ్యాటింగ్ నైపుణ్యం తనను ఆకట్టుకుందని టెండూల్కర్ తెలిపాడు. స్మృతి బ్యాటింగ్ ఒక కళ లాంటిదని.. ఆమె షాట్ ప్లే, టైమింగ్, గ్యాప్‌లను గుర్తించే సామర్థ్యం ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాట్ వుమెన్లలో ఒకరిగా నిలిపాయన్నారు. భారత




గడ్డపై జరుగుతున్న ఈ ప్రపంచ కప్ మహిళల క్రికెట్‌కు అవసరమైన గుర్తింపును తీసుకువస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశాడు. మహిళల క్రికెట్‌లో వచ్చిన మార్పులకు ప్రస్తుత ఐసీసీ అధ్యక్షుడు జై షాకు క్రెడిట్‌కు అర్హుడని సచిన్ పేర్కొన్నాడు. బీసీసీఐ కార్యదర్శిగా తన పదవీకాలంలో మెన్స్, వుమెన్స్ క్రికెటర్లకు సమాన మ్యాచ్ ఫీజులను అమలు చేయడం.. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభంలో కీలక పాత్ర పోషించాడని అభినందించాడు.



# తమ్ముడిని చూసి గర్వపడ్డాను..

**'ఓజీ'పై మెగాస్టార్ ఎమోషనల్ పోస్ట్**

**కుటుంబ సభ్యులతో కలిసి 'ఓజీ' సినిమా చూసిన చిరంజీవి**

**సినిమా హాలీవుడ్ రేంజ్‌లో ఉందన్న మెగాస్టార్**

**దర్శకుడు సుజిత్, సంగీత దర్శకుడు తమన్‌పై పొగడ్తలు**



**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం రూ. 250 కోట్లను సాధించి బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. ఈ చిత్రంపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సినిమా అభిమానులకు అసలైన పండగ అని, పవన్‌ను తెరపై చూసి తాను ఎంతో గర్వపడ్డానని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి 'ఓజీ' చిత్ర బృందంతో కలిసి ప్రత్యేకంగా ఈ సినిమాను వీక్షించిన చిరంజీవి, అనంతరం సోషల్ మీడియా ద్వారా తన పూర్తి అభిప్రాయాన్ని పంచుకున్నారు. "నా కుటుంబంతో కలిసి 'ఓజీ' చూశాను. సినిమాలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. ఇది హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది" అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ కథ అయినప్పటికీ, ఇందులో భావోద్వేగాలకు ఎలాంటి లోటు లేదని ఆయన తెలిపారు. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజిత్ అద్భుతంగా తీర్చిదిద్దాడని కొనియాడారు. పవన్ కల్యాణ్ గురించి మాట్లాడుతూ, "పవన్‌ను ఇలాంటి పాత్రలో చూడటం చాలా గర్వంగా అనిపించింది. తనదైన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు" అని చిరంజీవి వ్యాఖ్యానించారు. చిత్రానికి సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం ఆత్మలాంటిదని, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన తన అభినందనలు తెలియజేశారు.

సినిమా విడుదలైన రోజు కూడా చిరంజీవి 'ఓజీ' టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు కుటుంబంతో కలిసి సినిమా చూసిన తర్వాత మరోసారి సుదీర్ఘమైన రివ్యూ ఇవ్వడం పట్ల మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హీటు పెంచిన పూనమ్ కౌర్

**బాలయ్యపై పొగడ్తలు, మెగా ఫ్యాన్స్ ఫైర్!**

టాకీస్: సినిమాల కంటే సోషల్ మీడియా వ్యాఖ్యలతో ఎక్కువగా హాట్ టాపిక్ అవుతూ ఉన్న నటి పూనమ్ కౌర్. తాజాగా మరోసారి వివాదాస్ప ద ట్వీట్‌తో వార్తల్లోకి ఎక్కింది. ఇటీవలే ఓజీ సినిమాను ప్రశంసించిన ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆమె, ఇప్పుడు నందమూరి బాలకృష్ణ పై ప్రశంసలు కురిపించడంతో కొత్తగా మెగా నందమూరి అభిమానుల మధ్య చర్చకి బీజం పడింది. పూనమ్ కౌర్..2024, సెప్టెంబర్ 1న ఓ ట్వీట్ చేస్తూ అందులో 'బాలయ్య పెద్ద వృక్షం లాంటి వారు. అది అన్ని సీజన్లలోనూ మనుషులకి, జంతువులకు నీడనిస్తుంటుంది. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఉత్సాహంగానే ఉన్నారు. అది ఆయనకు దేవుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదం'అంటూ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది . దానికి పూనమ్.. బాలయ్య పాటకి డ్యాన్స్ చేస్తున్న ఓ వీడియోను కూడా జత చేసింది. ఇందులో 'సమర సింహారెడ్డి' పాటకు ఆమె స్టేజ్ పై డ్యాన్స్ చేస్తుంటే ఉత్సాహంగా వీక్షించాడు బాలయ్య. ఇక అప్పటి ట్వీట్‌ని ట్యాగ్ చేస్తూ పూనమ్ తాజాగా మరో ట్వీట్ చేయగా ఇది క్షణాల్లో వైరల్ అయింది.



# సన్నీ సంస్కారీ కీ తులసికి కాంతారా పోటీ కాదు

**ఈ రెండూ భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్**

టాకీస్: ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుం టాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్‌ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.





# ది రాజాసాబ్‌పై పెరుగుతున్న అంచనాలు

**టాకీస్:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

# కుబేర మీ ముందుకు వచ్చేస్తున్నాడు..




**టాకీస్:** యాక్టర్‌గా, డైరెక్టర్‌గా, సింగర్‌గా ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కోలీవుడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ధనుష్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ధనుష్ ఈ ఏడాది శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నాడని తెలిసిందే. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది.

తెలుగులో మంచి టాక్‌తో నిర్మాతలకు కాసుల వర్షం కురిపించిన కుబేర.. తమిళంలో మాత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి ఎంట్రీ ఇచ్చేసింది. కాగా థియేటర్లు, ఓటీటీలో ఈ సినిమాను మిస్సయిన వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. కుబేర ఇక టీవీల్లో సందడి చేయనుంది. కుబేర అక్టోబర్ 5 (ఆదివారం) సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మాలో ప్రీమియర్ కానుంది. మరి ఈ చిత్రానికి టెలివిజన్ ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. కుబేర చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషించగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటించాడు. పాపులర్ బాలీవుడ్ యాక్టర్ జిమ్ సర్భ్ విలన్‌గా నటించాడు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కించారు.

# ప్రశాంత్‌వర్మ 'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్ విడుదల



**టాకీస్:** ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన 'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్‌గా 'జై హనుమాన్' తెరకెక్కుతున్నది. అయితే ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మరోచిత్రం 'మహాకాళి'. పూజ అపర్ణ కొల్లూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఇండియా నుంచి వస్తున్న తొలి ఫీమేల్ సూపర్ హీరో మూవీ ఇదే కావడం విశేషం. ఆర్‌కేడీ స్టూడియోస్ పతాకంపై రమేష్ దుగ్గల్ నిర్మించనున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నామ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దసర పండుగను పురస్కరించుకోని ఈ సినిమా నుంచి అక్షయ్ ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ అసురుల గురువు శు క్రచార్య పాత్రలో కనిపించబోతున్నాడు.

బెంగాల్ నేపథ్యంలో కాళీదేవి ప్రధానంగా నడిచే కథాంశమిదని, భారతీయ మహిళ సాధికారత, విశ్వాసం, ధైర్యానికి ప్రతీకలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఐమాక్స్ త్రీడీలో కూడా ఈ సినిమాను చూడొచ్చని, భారతీయ, విదేశీ భాషల్లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగాల, రచయిత: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: పూజ అపర్ణ కొల్లూరు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.